ప్రజాశక్తి

సోమవారం 8 డిసెంబర్ 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

మహిళలకు ముప్పతిప్పలు

- సర్వీసులు పెంచకుండా ఇబ్బందులు
- స్త్రీశక్తి పథకం అమలుకు తూట్లు
- రద్దీ మార్గాలపై దృష్టి సారించని ఆర్‌టిసి అధికారులు



గుంటూరు బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం (స్త్రీశక్తి పథకం) అమలులో ఇప్పటికీ బాలారిష్టాలు కొనసాగుతున్నాయి. బస్సుల సంఖ్య పెరగడం లేదు. సర్వీసులు పెంచడం లేదు. ఆర్‌టిసి అధికారులు మహిళల ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. బస్సులో ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉందనే నెపంతో ఆర్‌టిసి సిబ్బంది నిర్ధేశిత స్టాపుల్లో బస్సులను ఆపకుండా వెళుతున్నారు. దీంతో మహిళలు బస్సుల కోసం పరుగులు పెడుతున్నారు. ఏ ప్రాంతంలో రద్దీ ఉంటుందో...ఏ ప్రాంతంలో ప్రయాణికుల ఉండరో కూడా అధికారులు అంచనా వేయలేకపోతున్నారు. శెలవు రోజులు అయిన శని, ఆదివారాల్లో కూడా యథాతథంగా వెలగపూడి సచివాలయం, హైకోర్టుకు బస్సులు నడుపుతున్నారు. ఈ బస్సులు ఖాళీగా తిరుగుతున్నాయి. కానీ పర్యాటకకేంద్రం అమరావతి, పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రధాన కూడలి క్రోసూరుకు చాలినన్న బస్సులు నడపటంలేదు. శెలవు రోజుల్లో హైకోర్టు, సచివాలయంకు బస్సులు నడపటం వల్ల ఖాళీగా తిప్పాల్సి వస్తుందని, కానీ శెలవు రోజుల్లో ప్రధాన పర్యాటక కేంద్రాలకు మాత్రం బస్సు సర్వీసులు పెంచడం లేదని ఆర్‌టిసి సిబ్బంది సైతం అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అమరావతి, కోటప్పకొండ, మంగళగిరి, తెనాలి, విజయవాడ తదితర ప్రదేశాలకు ఆదివారం రద్దీ పెరుగుతోంది. కానీ ఈ ప్రాంతాలకు కనీసం రద్దీకి అనుగుణంగా సర్వీసులు పెంచడం లేదు. కానీ ప్రయాణికులు లేని ప్రాంతాలకు మాత్రం బస్సులు యథాతథంగా నడుపుతున్నారు. దీని వల్ల శెలవు రోజుల్లో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అటు ప్రయాణీకులు, ఇటు సిబ్బంది తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే మార్గాల్లో మహిళలు బాగా ఇబ్బంది పడుతున్నారు. అలాగే చాలినన్ని బస్సులు ఏర్పాటు చేయకుండా ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల రోజు వారీగా కార్యాలయాలకు వెళ్లే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు అనేక సమస్యలు ఎదురవు తున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో కనీసం బస్సు ఎక్కేందుకు తమకు ఖాళీదొరకడం లేదని మహిళా ఉద్యోగులు వాపోతున్నారు. గుంటూరు నుంచి రాజధానికి వెళ్లేందుకు డిమార్టు ఎదురుగా ఇచ్చిన స్టాప్ వద్ద బస్సులను ఆపకపోవడం వల్ల మహిళలు పరుగులు పెడుతున్నారు. అలాగే సత్తెనపల్లి, నరసరావుపేట, చిలకలూరిపేట వెళ్లేందుకు టుబాకోబోర్డు (మెడికల్ క్లబ్) వద్ద, చుట్టుగుంట సెంటర్‌లో బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నారని మహిళలు వాపోతున్నారు. మహిళలలో పాటు పురుషులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ ప్రాంతంలో ఎంత మంది ప్రయాణికులు వస్తున్నారు. ఏ సమయంలో ఎక్కువగా రద్దీ ఉంటోంది. ఆ మార్గంలో నిర్ధేశిత సమయంలో సర్వీసుల పెంపుదలపై దృష్టి సారించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టిపట్టన్నట్టు వ్యవహరిస్తున్నారు. కొన్ని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ రవాణ సౌకర్యం లేక ఉద్యోగులు ఇబ్బందిపడు తున్నారు. అలాగే అత్యవసరంగా వెళ్లాల్సిన మహిళలు బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అల్ట్రా పల్లె వెలుగు, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లలో మహిళలకు ఉచిత ప్రయాణానికి స్త్రీశక్తి పథకం ద్వారా అనుమతించారు. ప్రధానంగా గుంటూరు–తెనాలి, పర్చూరు, పెదనందిపాడు, తాడికొండ, తుళ్లూరు, అమరావతి ప్రాంతానికి వెళ్లి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంటూరు నుంచి సత్తెనపల్లి, పెదకూరపాడు,

2లో



బ్రహ్మానందాన్ని జాతీయ స్థాయి పురస్కారంతో సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

హాస్యబ్రహ్మ బ్రహ్మానందంకి జీవిత సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వైషమ్యాలు లేకుండా మనుష్యులంతా ఒకటవ్వాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్న బొల్లిముంత శివరామకృష్ణ రచనలు మనసుని హత్తుకుంటాయని సినీ నటులు హాస్యబ్రహ్మ బ్రహ్మానందం అన్నారు. పట్టణానికి చెందిన బొల్లి ముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవాల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బొల్లి ముంత శివరామకృష్ణ జాతీయ స్థాయి జీవిత సాఫల్య పురస్కారంతో ఆయన్ను సత్కరించి రూ.లక్ష నగదు పురస్కారాన్ని అందజేశారు. తొలుత బ్రహ్మానందం చేసిన ప్రసంగంలో తెనాలితో తనకున్న సాన్నిహిత్యాన్ని తొలుత శ్రోతలకు గుర్తుచేశారు. సరిగ్గా 49 ఏళ్ల క్రితం తెనాలి వైకుంఠపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో తన వివాహం జరిగిందని గుర్తు చేశారు. చలువ పందిళ్ళ క్రింద శ్రీరామ నవమి ప్రసాదం ఆరగించానన్నారు. బొల్లిముంత జీవిత చరిత్ర వివరిస్తూ సమాజంలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో రచనలను, ఉద్యమాలను బొల్లిముంత జీవిత ధ్యేయంగా మార్చుకున్నారని అన్నారు. ఆయన రచనల్లో సాయుధ పోరాటం, సామాజిక అన్యాయాలు, రైతుల కష్టాలు స్పష్టంగా కనిపిస్తాయన్నారు. రాజకీయ నాటకాలు, కథలు, పాటలు, హరికథలు రాసి, అభ్యుదయ భావజాలాన్ని నలుమూలల విస్తరించారని తెలిపారు. మహాకవులను ఆదర్శంగా తీసుకొని తన రచనలతో మానవ సమాజంలో మార్పు తేవాలని ఆకాంక్షించిన వారిలో బొల్లిమంతా చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలుగు సాహిత్యంలో ఉన్నతమైన, ఉత్తమమైన భావాలు కలిగిన బొల్లిమంతా ఆశయాలను అనుసరించి బ్రతకాలని తెలిపారు. తెలుగు సాహిత్యంలో కమ్మదనాన్ని ఎరిగి విద్యాబుద్ధులు నేర్పించాలని నేటితరం ఉపాధ్యాయులను కోరారు. అజ్ఞానం విడనాడి మనుషులంతా ఒకటవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్న బొల్లిముంత రచనలు సాహితీ పరులను ఎంతో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. మరో అవకాశం వున్నప్పుడు బొల్లిముంత శివరామక ష?

2లో

2 కిలోల గంజాయి స్వాధీనం

గుంటూరులో 6 గురు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరం పాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఏటుకూరు రోడ్డులో లాల్‌పురం డొంక వద్ద శ్రీ సుబ్రమణేశ్వరస్వామి గుడి వద్ద ఖాళీ స్థలం గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు డిఎస్‌పి కె.అరవింద్ తెలిపారు. నగరం పాలెం పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి చేతుల్లో ఉన్న కవర్లను పరిశీలించగా వాటిలో గంజాయి ఉండటం గుర్తించి, వెంటనే వాటిని సీజ్ చేసి, పట్టుబడిన నిడుతులను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు. స్థానిక సంపత్‌నగర్‌కు చెందిన జి.కోటేష్ అలియాస్ ఈశ్వర్, వసంతరాయపురం ప్రాంతానికి చెందిన కాకర్ల శ్రీకాంత్, నల్లచెరువకు చెందిన బి.కిరణ్, షేక్ అబ్దుల్ ఖయ్యూమ్, వినోభానగర్‌కు చెందిన షేక్ నాగూర్ ఫరీఫ్, ఎటి అగ్రహారం వాసి ఎ.అశోక్‌లను అరెస్టు చేసి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వీరు గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్నట్టు డిఎస్‌పి తెలిపారు. ఈ కేసులో మరికొంత మంది నిందితులు ఉన్నట్టు వారిని త్వరలో అరెస్టుచేస్తామన్నారు. సిఐ సత్యనారాయణ, ఎస్ఐ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్‌పి అరవింద్



మాదక ద్రవ్య రహిత సమాజమే లక్ష్యం

గుంటూరులో భారీ ర్యాలీలో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో గంజాయి, మత్తు పదార్ధాలను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారని ఈగల్ విభాగం ఐజి ఆకె.రవికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మత్తు పదార్ధాలను నిర్మూలించాలని కోరుతూ "డ్రగ్స్ వద్దు బ్రో – సైకిల్ తొక్కు బ్రో" అవగాహన కోసం ఆదివారం స్థానిక నల్లపాడు పోలీసు స్టేషన్ నుంచి పోలీసు పేరేడ్ గ్రౌండ్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన సభలో ఐజి మాట్లాడుతూ మనుషుల జీవితాలను నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాలను అంతమొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని, అటువంటి యువత శక్తిని నిర్వీర్యం మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా మాట్లాడుతూ యువత సైకిల్ తొక్కే వ్యాయామాన్ని నిరంతరం కొనసాగించాలని మంచి శారీరక దారుఢ్యం వలన మనసు ప్రశాంతంగా ఉంటుందని, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఆకతాయి తనంగా, కిక్

2లో

భూములిచ్చిన రైతులకు న్యాయం చేయండి

సిపిఎం పూర్వ కార్యదర్శి పి మధు

ప్రజాశక్తి- తాడేపల్లి



ఖాళీస్థలాలు పరిశీలిస్తున్న పి మధు తదితరులు

రాజధానికి మొదటి విడతగా భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి మధు ప్రభుత్వాన్ని కోరారు. వాణిజ్య ప్లాట్లు మరియు రెసిడెన్స్ ప్లాట్లు రైతులకు వారి వారి ప్లాట్లు వారికి అందజేయడంతో పాటు మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారం రైతు సంఘం నాయకులతో కలిసి రాజధాని అమరావతికి అనుసంధానం గావించే సీడ్ యాక్సెస్ రోర్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట్లో భూములు ఇచ్చిన రైతులకు సరైన విధంగా న్యాయం చేయకుండా, మరల కొన్ని గ్రామాల్లో పూలింగ్ పద్ధతి మీద భూములు సేకరించడానికి వెళ్ళటం సరికాదన్నారు. ప్రభుత్వం ఆలంభించిన ఈ విధానం వల్ల రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని చెప్పారు. 11 సంవత్సరాల కాలంలో ఐదు సంవత్సరాలు మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం

2లో



ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా రామిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా టి.వి.రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో విస్త త స్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జిల్లా ఇన్‌ఛార్జి నాగ సాయి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఇటీవల జిల్లా అధ్యక్ష పదవికి సయ్యద్ చాంద్ బాషా చేసిన రాజీనామాను ఆమోదించారు. నూతన జిల్లా అధ్యక్షులుగా టీవీ రామిరెడ్డి (వ్యవసాయ శాఖ),జిల్లా కార్యదర్శిగా వై నాగేశ్వరరావు (వైద్య ఆరోగ్య శాఖ), గుంటూరు నగర శాఖ అధ్యక్షులుగా షేక్ కరీముల్లా షా ఖాదరి, (వైద్య ఆరోగ్యశాఖ) , నగర శాఖ కార్యదర్శిగా బి.కోటేశ్వరరావు (కార్మిక శాఖ), జిల్లా ఉపాధ్యక్షులుగా వి.పెద్ద రత్తయ్య (వైద్య ఆరోగ్యశాఖ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ప్రయోజనాలను కాపాడతామని ఇందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికైన సభ్యులకు సమావేశానికి హాజరైన సభ్యులందరూ అభినందనలు తెలియజేశారు.

పేదలకు అండగా ఖిద్మత్ టీమ్

ప్రజాశక్తి మంగళగిరి

కుల, మత, రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు అండగా నిలవడమే ఖిద్మత్ టీమ్ ధ్యేయమని షేక్ షఫీ అన్నారు. ఆదివారం పలువురు యువకులు ఖిద్మత్ టీమ్ లో చేరారు. ఖిద్మత్ టీమ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఖిద్మత్ టీమ్ లీడర్ షేక్ షఫీ మాట్లాడుతూ నేటి సమాజంలో చాలామంది యువకులు సినిమాలు షికార్లతో కాలం గడుపుతూ ఉంటారని, తమకు ఉన్న దాంట్లో కొద్ది మొత్తాన్ని ఇతరుల మేలు కోసం కేటాయించాలనే ఉద్దేశ్యంతో పలువురు యువత ఖిద్మత్ టీమ్ లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో ఎంతోమంది మ తులకు వారి వారి ఆచారాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఎందరో నిరుపేదలకు కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఆర్థిక సహాయం అందజేయడం నేటికీ కొనసాగుతూనే ఉందన్నారు. ప్రతి మనిషికి జీవితంలో సంత ప్తి అవసరమని, ఇందుకు సేవా కార్యక్రమాలే సరైనవన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతోనే జీవితానికి సార్ధకత చేకూరుతుందన్నారు. ఖిద్మత్ టీమ్ లో మరింత మంది యువత భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

ములకలూరు శివారులో హత్య...

ప్రజాశక్తి-నరసరావుపేట

పొలం వివాదంలో ఒక వ్యక్తి హత్యకు గురయిన ఘటన నరసరావుపేట మండలం ములకలూరు శివారులో ఆదివారం జరిగింది. పర్వతాలు(55)అనే వ్యక్తిపై గడ్డపార,కర్రలతో దాడి చేసిన ప్రత్యర్థులు దాడి చేశారు. ఘటనా స్థలంలోనే ఆయన కుప్పకూలి మ తి చెందాడు. మ తుడు పర్వతాలు నరసరావుపేట మండలం అగ్రహారం గ్రామంకు చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు. కొంత కాలంగా ఆగ్రహారంలో ఓర్చు మసలయ్యకి వేముల వెంకటేశ్వర్లుకి మధ్య వివాదాలు ఉన్నాయి. వివాదాల కారణంగా కొన్నేళ్లుగా దేచవరంలో నివాసం ఉంటున్న పర్వతాలను లక్ష్యంగా చేసుకుని ఆదివారం దాడి చేవారు. అగ్రహారంలో గడ్డిమోపు విషయంలో మరోసారి చెలరేగిన వాగ్వాదం పర్వతాలపై దాడికి దారితీసింది. ములకలూరు వద్ద పొలంలో ఉన్న వేముల వెంకటేశ్వర్లుతో మరోసారి వాగ్వాదంకి దిగిన మ తుడు పర్వతాలు, తమ్ముడు కొడుకు ఓర్చు కోటేశ్వరరావు పై దాడి చేశారు. ములకలూరు-అగ్రహారం గ్రామాల మధ్య పొలాల్లో పర్వతాలు మృతదేహాన్ని కనుగొన్నారు.

కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలు కాగా నర్సరావుపేట ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలించారు. ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మాట్లాడుతున్న బ్రహ్మానందం

హాస్యబ్రహ్మ బ్రహ్మానందంకి జాతీయ స్థాయి జీవిత సాఫల్య పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

సాహిత్య ఉపన్యాసం చేస్తానని అన్నారు. తన ప్రసంగంలో మహా కవులు ధూర్జటి, జాషువా, గురజాడ అప్పారావు, బొమ్మెర పోతన, గౌతమ బుద్ధుడు రచనలు తనని ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. అనంతరం తహసిల్దార్ గోపాలక ష?, సామాజిక కార్యకర్త సిహెచ్ రమేష్ బాబు, అంతర్జాతీయ శిల్పి కళాకారులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర, శ్రీహర్ష లను బ్రహ్మానందం సత్కరించారు. ఆదివారం ఉదయం నుంచి 500 మంది కళాకారులతో నిర్విరామంగా ప్రదర్శించిన కూచిపూడి న త్యాలు ప్రేక్షకులను రంజింపచేసాయి. అంతరిక్ష శాస్త్రవేత్త డాక్టర్ చందు సాంబశివరావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మెన్ గుమ్మడి గోపాలక ష?, రామక ష?, ఆప్త ఫౌండేషన్ ఛైర్మెన్ ఎన్.ఆర్.ఐ చందు శ్రీనివాసరావు, తహశీల్దార్ కె వి గోపాలక ష? ప్రసంగించారు. బొల్లి ముంత క ష? మాస్టారు, డాక్టర్ ఆలపాటి క ష? సందీప్, బెల్లంకొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు. తన్నీరు శివశంకర్ బి వెంకట్ భీమేశ్వర ప్రసాద్ కే రమేష్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

మాదక ద్రవ్య రహిత సమాజమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కోసం తీసుకునే ఈ గంజాయి, మాదక ద్రవ్యాలు మనుషుల ప్రాణాలను తీస్తాయన్నారు. స్నేహితులు, సహచరులు అడిగారని, ఒత్తిడి నుండి బయటకు రావాలని ఈ డ్రగ్స్ కి అలవాటు పడితే క్రమంగా అది మిమ్మల్ని బానిసలుగా మార్చి, మీ జీవితాలను చిత్తు చేస్తాయని జిందాల్ పేర్కొన్నారు. నేటి సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య మాదక ద్రవ్యాలని వీటిని నిర్మూలించడానికి ప్రజలందరూ కలసి మెలసి ముందుకు రావాలని, కలసికట్టుగా కూకటి వేళ్ళతో మాదక ద్రవ్యాలను ఏరిపారేయాలని ఈగల్ ఎస్పి నగేష్ బాబు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్య సమాజ నిర్మాణంలో ప్రతి తల్లి బాధ్యత తీసుకోవాలని, పిల్లల నడవడికను, ప్రవర్తనను సరిచేయవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదని తెలిపారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని కోరారు. నల్లపాడు పోలీసు స్టేషన్ నుంచి



ప్రారంభం అయిన ర్యాలీలో స్థానిక ప్రభుత్వ గురుకుల పాఠశాల, మాస్టర్ మైండ్స్, శ్రీ చైతన్య, చలపతి, ఎన్‌సిసి విద్యార్థులు, రెడ్ క్రాస్ సొసైటీ వారు, సైకిల్ అసోసియేషన్ వారు, స్థానిక ప్రజలు, పోలీస్ అధికారులు,సిబ్బంది సుమారు 500 మంది పాల్గొన్నారు.

భూములిచ్చిన రైతులకు న్యాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కాలయాపన చేసిందని, అంతకుముందు, ఇప్పుడు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయని, అభివృద్ధి పనులు నత్త నడకన సాగుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల అభిప్రాయాలకు విలువ ఇచ్చి, వారి ప్లాట్లు అభివృద్ధి చేసి ఇచ్చినప్పుడే ప్రభుత్వం మీద నమ్మకం కుదురుతుందని చెప్పారు. రైతులకు కేటాయించిన ప్లాట్లలో ఇప్పటివరకు ఒక్క రోడ్డు కూడా వేయలేదని, డ్రైనేజీ వ్యవస్థ సరిలేదని చెప్పారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బంది రానివ్వనని గతంలో మీరు చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సూచించారు. మొదట్లో షీడ్ క్యాపిటల్ గా ప్రకటించిన 29 గ్రామాల్లో అభివద్ధి చేయకుండా, మరికొన్ని గ్రామాలను కలుపుతూ భూములు సేకరించడం సరైనది కాదని చెప్పారు. మధు వెంట రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, రైతు సంఘం రాజధాని అధ్యక్షులు కే జగదీశ్వర్ రెడ్డి, ఎస్కే పీర్ సాహెబ్ ఉన్నారు.

మహిళలకు ముప్పతిప్పలు

(మొదటి పేజీ తరువాయి)

అచ్చంపేట, క్రోసూరు బస్సులు లేక అసౌకర్యానికి గురవుతున్నారు. కానీ జిల్లాలో బస్సులు, రోజువారీ బస్సు ట్రిప్పులు పెంచడం లేదు. రద్దీకి తగట్టుగా సర్వీసులు పెంచాలని నిర్దేశిత స్టాప్లల్లో బస్సులు ఆపాలని ప్రయాణికులు కోరుతున్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం వల్ల తాడికొండ, పెదకూరపాడు నియోజకవర్గాలకు చెందిన 50 గ్రామాల ప్రజలు ఆర్‌టిసి బస్సులు గుంటూరు నగరంలోకి అనుమతించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరితో పాటు నిత్యం రాజధానికి వెళ్లే హైకోర్టు, సచివాయలం ఉద్యోగులు రాకపోకలకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.

పెంచలయ్య హంతకులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

గంజాయి మాఫియా చేతుల్లో హత్యకు గురై చనిపోయిన పెంచలయ్య హంతకులను కఠినంగా శిక్షించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన పెంచలయ్య సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా పెంచలయ్య చిత్రపటానికి అప్పారావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షతన సభలో అప్పారావు మాట్లాడుతూ, పెంచలయ్య కుటుంబానికి పరిహారం ఇవ్వాలని ,పెంచలయ్య భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు . ప్రభుత్వం గంజాయిపై కఠినంగా వ్యవహరిస్తామని, గంజాయి మాఫియాను తుదముట్టిస్తామని చెప్పి, ఆచరణలో అమలు చేయడం లేదని అన్నారు. పెంచలయ్య మృతి చెంది వారం రోజులు గడిచినా, ముఖ్యమంత్రి గానీ ,రాష్ట్ర మంత్రులు గాని పెంచలయ్య కుటుంబానికి పరిహారం ఏమి ఇస్తారో ఇప్పటివరకు చెప్పలేదని అన్నారు .రాష్ట్రమంతా గంజాయి విపరీతంగా అమ్ముతున్నా, ప్రభుత్వం గంజాయి ముఠా పట్ల కఠినంగా వ్యవహరించడం లేదని అన్నారు. గంజాయి అమ్మ వద్దని, గంజాయి వలన సమాజానికి కలిగే నష్టం గురించి పెంచలయ్య తన కళారూపాల ద్వారా ప్రజలకు తెలియజేయడం నేరమా అని అన్నారు. కడు పేదరికంలో ఉండి, చిన్నతనంలోనే హత్యకు గురైన పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. పెంచలయ్య మృతి సి.పి.ఎం., ప్రజానాట్యమండలి ,యువజన సంఘానికి తీరని లోటు అని అన్నారు.ఈ సంతాప సభలో సి.పి.ఎం. గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, నాయకులు జంపని రామారావు, ఫణిదపు భువనేశ్వరి, మర్రి లక్ష్మి, నల్లమోతు రాజేంద్ర, షేక్ షమి, ప్రజా సంఘాల కార్యకర్తలు బుజ్జి,కొర్రపాటి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



పెంచలయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మెనోపాజ్‌పై మహిళలకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మెనోపాజ్ దశలో మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, ఆధునిక చికిత్సా విధానాలు, వైద్య పరిశోధనల పురోగతి తదితర అంశాలపై వైద్యులకు అవగాహన కల్పించేందుకు విజయవాడ మెనోపాజ్ సొసైటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. నగరంలోని జీఆర్టీ గ్రాండ్ హోటల్లో ఆదివారం నిర్వహించిన ఈ సదస్సులో 'ప్రొలాప్స్ రీడిఫైన్డ్' అనే అంశంపై ప్రసంగించిన డాక్టర్ అనురాధ కోడూరి.. తన తాజా నవల 'మై బాలీవుడ్ రొమాన్స్'ను ఆవిష్కరించారు. పారు అనే మహిళ ప్రధాన పాత్రగా రూపుదిద్దుకున్న ఈ నవలలో స్త్రీ జీవితానికి సంబంధించిన అనేక సున్నితమైన అంశాలను రచయిత్రి హృద్యంగా ఆవిష్కరించారు. ప్రతిభావంతురాలైన వైద్యురాలిగా ఖ్యాతి గడించిన డాక్టర్ అనురాధ కోడూరి.. నవలా రచయిత్రిగానూ ప్రత్యేకతన చాటుకుంటున్నారు. సదస్సు ప్రారంభోత్సవంలో సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ హరిత పిన్నమనేని మాట్లాడుతూ.. మెనోపాజ్‌పై స్త్రీలకు విస్తత అవగాహన కల్పించాలని



అన్నారు. ఆధునిక వైద్య చికిత్సలు, మానసిక సంసిద్ధతతో మెనోపాజ్ సంబంధిత సమస్యలను అధిగమించొచ్చని ఆమె పేర్కొన్నారు. మెనోపాజ్ సంబంధిత చికిత్సల్లో నూతన పద్ధతులు, హార్మోన్ థెరపీ మార్గదర్శకాలు, రిస్క్ ఫ్యాక్టర్లు, వ్యక్తిగత చికిత్సా విధానంపై తాజా అధ్యయనాలను వైద్యులకు పరిచయం చేయడం ఈ సదస్సు ముఖ్య లక్ష్యమని తెలిపారు. సొసైటీ సెక్రటరీ డాక్టర్ మైనేని పూజిత మాట్లాడుతూ.. మెనోపాజ్ సమయంలో వచ్చే సైకాలజికల్ లక్షణాలు, డిప్రెషన్, ఆంగ్జైటీ, మూడ్ స్వింగ్స్ వంటి సమస్యలను గుర్తించే విధానం, ఆధునిక మేనేజ్‌మెంట్‌పై వైద్యులు మరింత దృష్టి పెట్టాలని సూచించారు. విజయవాడ మెనోపాజ్ సొసైటీ ట్రెజరర్ డాక్టర్ భీమవరపు నవీన మాట్లాడుతూ.. మెనోపాజ్ తర్వాత మహిళల్లో పెరుగుతున్న ఆస్టియోపొరోసిస్, హృదయ సంబంధిత వ్యాధులు, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యలను ముందుగానే గుర్తించి, నిరోధక చర్యలు తీసుకోవడం కోసం తాజా గైడ్‌లైన్స్‌ను ఈ కాన్ఫరెన్స్‌లో చర్చిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు లబ్బీపేటలోని ప్రశాంత్ అడ్వాన్స్డ్ యురాలజీ, గైనకాలజీ అండ్ రోబోటిక్ సర్జరీ హాస్పిటల్‌లో సెక్రటేరియట్ ఏర్పాటు చేశారు. విజయవాడ అబ్స్టెట్రిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీ సౌజన్యంతో నిర్వహించిన ఈ సదస్సుకు డాక్టర్ ఆర్ఎస్ రమాదేవి, డాక్టర్ వి.పద్మజ, డాక్టర్ పి.సుశీల పాత్రన్లుగా వ్యవహరించారు.

విద్యార్థి దశ నుండే సేవా భావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండి సేవా భావం అలవర్చుకోవాలని, తద్వారా చక్కని వ్యక్తిత్వం గల వారిగా తయారవుతారని జిల్లా రెవిన్యూ అధికారి ఏ. మురళి అన్నారు. నరసరావుపేట పట్టణం రావిపాడు రోడ్డు లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రాంగణంలో ఆదివారం వాగ్దేవి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డిఆర్ఓ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యార్థి దశ నుండే మంచి నడవడిక, స్నేహాలు ఏర్పరుచుకోవాలన్నారు.

వాగ్దేవిలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులతో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పేందుకు ఫ్రెషర్స్ డే వేడుకలు దోహదం చేస్తాయన్నారు. ఫెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల ఛైర్మన్ కాట్ల రామకోటేశ్వరరావు, డైరెక్టర్స్ ఓగూరి నాగేశ్వరరావు, సూదా సురేష్ బాబు, మద్దుల కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి మురళి

ఇద్దరు పోలీసుల సస్పెన్షన్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించే వ్యాపారస్తులకు సహకరిస్తున్న పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు ఎం.నాగార్జున, వై.మహేష్ అక్రమ రేషన్ రవాణా కార్యకలాపాలు నిర్వహిస్తున్న అక్రమార్కులకు సహకరిస్తూ, వారిపై పోలీస్ వారి నిఘా సమాచారాన్ని ఎప్పటికప్పుడు వారికి చేరవేస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఘటనలో ఇంకా ఎవరైనా బాధ్యులు ఉంటే, లోతైన దర్యాప్తు జరిపి వారిపై కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, జిల్లాలో పనిచేస్తున్న పోలీసులు ఎవరైనా ఇటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గంటే వారిపై కూడా శాఖా పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు ఎస్పి తెలిపారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజాసేవ అనే విలువలకు ప్రధమ స్థానం ఇచ్చి ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది క అషి చేయాలన్నారు.


ఆరుద్రోత్సవంలలో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ

భక్తిశ్రద్ధలతో త్రికోటేశ్వరస్వామి ఆరుద్రోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోటప్పకొండ లోని త్రికోటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి ఆరుద్రోత్సవాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని భక్తులతో కలిసి కొండశిఖరంపై జ్యోతిదర్శనం వీక్షించారు. తెల్లవారు జామున ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి మహా అభిషేక కార్యక్రమాల్లో పాల్గన్నారు. వేడుకలో భాగంగా కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నాను. ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ ఆరుద్రోత్సవం అంటే కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదని, ఇది మానవ జీవితంలో ఆధ్యాత్మిక జాగ అతికి, శివతత్త్వ బోధకు ప్రతీక అన్నారు. మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున శివుడు నటరాజ స్వరూపుడిగా ఆనంద తాండవం చేసిన పవిత్ర దినమని తెలిపారు. ఇక్కడి శిఖరంపై ఆరుద్ర నక్షత్రం రోజున కనిపించే జ్యోతి దర్శనం అపూర్వమైన దైవానుగ్రహాన్ని సూచిస్తుందని చెప్పారు. జ్యోతి దర్శనం చేసుకుని, స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గనడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సస్పెన్షన్ సరికాదు

ఏపిజిఇఏ పల్నాడు జిల్లా కమిటీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైద్య ఆరోగ్యశాఖలో ఏక కాలంలో 12 మంది ఉద్యోగుల సస్పెన్షన్ తీవ్ర ఆందోళన కలిగిస్తుందని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చినరామిరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ తేదీన గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సందర్శించిన సమయంలో ఆరోగ్య కేంద్రం తాళం వేసి ఉండటాన్ని గమనించి వారు వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ కు సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేయడం సరికాదన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు 9 మంది ఉద్యోగులు విధులకు హాజరుఅవున్నారని సెలవులో ఉన్న ముగ్గురిని కలిపి మొత్తం 12 మంది నుండి ఎటువంటి వివరణ కొరకుండా సస్పెండ్ చేయడం తగాదన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ కుంచాల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీ ఫేక్ బాజీ, నరసరావుపేట తాలూకా యూనిట్ అధ్యక్షురాలు ఎం. ఫ్లోరెన్స్, ఎస్. చలమారెడ్డి, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

బాలసుబ్రమణ్యం విగ్రహ ప్రతిష్టను అడ్డుకోవటం సరికాదు

ప్రజాశక్తి - గుంటూరు

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియం ఆవరణలో నిర్మించిన గాన గంధర్వుడు, తెలుగు జాతి గర్వించదగిన గాయకుడు ఎస్.పి బాలసుబ్రమణ్యం విగ్రహ ఆవిష్కరణను తెలంగాణ వాదం పేరుతో అడ్డుకోవడం ౕరికాదని అవగాహన మనమూ పాడుదాం రండి! బృందం సభ్యులు అన్నారు. ఆదివారం సభ్యులు సంస్థ కార్యాలయంలో నిరసన తెలిపారు. సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పీ.ఎస్ మూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయంగా తెలుగు భాషకు వన్నెతెచ్చిన గాయకుడు బాలు విగ్రహ ప్రతిష్టాపనను అడ్డుకోవటం తెలుగు భాషను, భారతీయ సంగీతాన్ని అవమానించటమేనన్నారు. అనేక భారతీయ భాషలలో వేలాది పాటలు పాడి కోట్లాది మంది కళాభిమానుల హఅదయాలను గెలిచిన బాలుని సంకుచిత ప్రాంతీయతత్వంతో వ్యతిరేకించటాన్ని ముక్తకంఠంతో అందరూ ఖండించాలన్నారు.రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి మాట్లాడుతూ సంగీతం, సాహిత్యం, సైన్సు ఎల్లలు లేనివని, విశ్వజనీనమైనవని, కేవలం బాల సుబ్రహ్మణ్యం ఆంధ్రాకు చెందిన వాడనే కారణంతో రాజకీయాలకతీతమైన ఒక లెజెండరీ కళాకారుడి విగ్రహ ప్రతిష్టను అడ్డుకోవడం జాతీయ సమైక్యతకు ప్రమాదకరం, రాజ్యాంగ విరుద్ధమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎటువంటి ఈ విగ్రహ ప్రతిష్టను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో గాయనీ గాయకులు రాజశేఖర్, అశోక్, లక్ష్మి, అప్పారావులు విగ్రహాన్ని అడ్డుకోవటం పై తమ నిరసనను తెలియజేశారు.

పేటలో పారిశుధ్యం అధ్వానం

పారిశుధ్య నిర్వహణలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

గుడ్ మార్నింగ్ నరసరావుపేటలో డాక్టర్ గోపిరెడ్డి నివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలో పారిశుధ్యం చాలా అధ్వాన్నంగా ఉందని, పారిశుధ్య నిర్వహణలో మున్సిపల్ అధికారులు పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా క్రిస్టియన్ పాలెం, శివ సంజీవ కాలనీలో ఆదివారం పర్యటించారు. ఆయా కాలనీలో పారిశుధ్యం అద్వాన్నంగా ఉండడం చూస్తే మున్సిపల్ అధికారుల పని తీరు తేటతెల్లం అయిందన్నారు. కాలువలు శుభ్రం చేసే పరిస్థితి ఎక్కడా కనబడటం లేదన్నారు. రోడ్డు మీదకు మురుగు నీరు వచ్చి రోడ్లు పాచి పట్టి,దోమలు పెరిగిపోయి ౕాయన్నారు. కనిపిస్తున్నాయని అన్నారు. క్రిస్టమస్ పండగ దగ్గర పడుతుందని, కనీసం చర్చికి పోయే ప్రదేశంలో అధికారులు, పాలకులు శుభ్రం చేయాలన్నారు. తాగునీటి పైపు లైన్లు కాలువలలో ఉండడంతో లీకేజీ ఏర్పడి మురుగు నీరు పైప్ లైన్ లోకి ప్రవేశించి ప్రజలకు డయేరియా లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు.


కాలనీలలో పర్యటిస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి


రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న డిఎస్‌పి జగదీష్

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

ప్రజాశక్తి - దాచేపల్లి

రౌడి షీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుండా ఉంటే చర్యలు తప్పవని గురజాల డిఎస్పీ జగదీష్ హెచ్చరించారు.దాచేపల్లి స్టేషన్ నందు ఆదివారం మండలంలోని రౌడీ షీటర్లకు డీఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు అల్లర్లు అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీస్ నిఘా ఉంటుందన్నారు. ఈ కార్యాక్రమంలో సిఐ భాస్కర్, ఎస్ఐ తదితరలున్నారు.

కొల్లిపరలో..

ప్రజాశక్తి - కొల్లిపర

మండలంలోని అన్ని గ్రామాల్లోని రౌడీ షీటర్లకు ఎస్ఐ ప్రసాద్ ఆదివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రౌడీ షీటర్లందరూ పాత జీవితాల స్వస్తి పలికి సత్ప్రవర్తనతో మెదగాలని సూచించారు. లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌన్సింగ్‌కు మండలంలోని 15 మంది రౌడీ షీటర్లు హాజరయ్యారు.

సహజీవనం చేస్తున్న వ్యక్తిపై ఫిర్యాదు

ప్రజాశక్తి - తెనాలి

సహజీవనం చేస్తున్న వ్యక్తి చేసిన మోసంపై మహిళ ఫిర్యాదు చేసింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం చెంచుపేటకు చెందిన నాంచారమ్మ పదేళ్లుగా లైన్ మ్యాన్ గా పని చేస్తున్న గోపితో సహజీవనం చేస్తోంది. తన దగ్గర డబ్బు, బంగారం తీసుకుని మోసం చేశాడని నాంచారమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. త్రీ టౌన్ ఎస్ఐ కరీముల్లా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాల్వలో పడి వృద్ధురాలు మృతి

కాల్వలో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటనపై త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పట్టణ చెంచుపేటకి చెందిన లక్ష్మమ్మ (87) ప్రమాదవశాత్తు కాల్వలో పడి మృతిచెందింది. త్రీ టౌన్ ఎస్ఐ నక్కా ప్రకాశరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయంలో చోరీ

రూరల్ గ్రామం కొలకలూరు ప్రాచీన ఆలయం అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. దుండగులు ఆలయంలోకి ప్రవేశించి హుండీ పగలగొట్టి నగదును అపహరించారు. పగలగొట్టిన తాళం కప్ప, అందుకు ఉపయోగించిన పలుగును దుండగులు అక్కడే వదిలి వెళ్లారు. ఆలయ అర్చకులు ఆదివారం ఉదయం హుండీ పగలగొట్టి ఉండటాన్ని చూసి ఆలయ కమిటీకి సమాచారం ఇచ్చారు. వారి ఫిర్యాదుతో రూరల్ పోలీసులు ఆలయానికి చేరుకొని క్లూస్ టీమ్స్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. 5 నెలల క్రితం ఇదే ఆలయంలో చోరీ జరిగింది. అప్పట్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ దుండగులు దోపిడీకి పాల్పడటం చర్చనీయాంశమైంది. సీసీటీవీ ఫుటేజిని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. ఏది ఏమైనా ఆలయంలో వరుస దొంగతనాలు గ్రామంలో చర్చకు తావిస్తున్నాయి. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.


తాళాలు పగలగొట్టిన ప్రధాన ద్వారం



మాట్లాడుతున్న కవి కరీముల్లా

ముస్లింలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి - వినుకొండ

ముస్లింలు ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని వారు అన్ని రంగాల్లో రాణిస్తూ అభివృద్ధి చెందాలని ప్రముఖ కవి కరీముల్లా అన్నారు. ఆవాజ్ ముస్లిం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో ఆదివారం సమావేశం జరిగింది. స్వాతంత్ర ఉద్యమంలో ముస్లింల పాత్ర ఎనలేనిదని, ముస్లింలు అంటే శాంతిని ప్రబోధించే వాళ్లని, అందరూ కలిసికట్టుగా ఉంటే మతోన్మా దానికి వ్యతిరేకంగా, లౌకిక తత్వాన్ని సాధించవచ్చు అని అన్నారు. సమావేశంలో ఆవాజ్ కమిటీ సభ్యులు చాంద్ భాష, మస్తాన్ వలి, మౌలాలి, సుభాని తదితరులు పాల్గొన్నారు.



ఆటలు ఆడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ఘనంగా డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నరసరావుపేట ఐఎంఏ భవనంలో 'డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్-2025' కార్యక్రమం జరిగింది. పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద ప్రారంభించారు. పలువురు వైద్యులు, విద్యార్థులు, ఐఎంఏ సభ్యులు ఈ క్రీడల్లో పాల్గొని క్రికెట్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, క్యారమ్, చదరంగం తదితర ఆటల్లో పోటీ పడ్డారు. విజేతలకు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అవార్డులు, ధృవీకరణ పత్రాలు ప్రదానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అలాంటి సమయంలో క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతాయన్నారు. ఐఎంఏ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.



వైద్యులను సత్కరిస్తున్న సభ్యులు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ) ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉచిత వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. శిబిరంలో జనరల్ పిజీషియన్, గుండె వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, న్యూరాలజీ, ఆర్థోపెడిక్ సర్జన్, జాయింట్ రీప్లేస్మెంట్ సంబంధించి ప్రముఖ వైద్యులు పాల్గొని, బి.పి,షుగర్, ఎకో తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంకాయలపాటి సూర్యప్రకాశరావు, డాక్టర్ పి.వెంకటస్వామి, డాక్టర్ కమిలి రాజశేఖర్, డాక్టర్ రాజా చల్లపల్లి,, ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం నాయకులు బచ్చు వెంకటేశ్వర్లు (కొండలు) పెండ్యాల కాశీ మల్లేశ్వరరావు, కనమర్లపూడి సుబ్బారావు, నోముల వెంకట రమణ, నారాయణ వెంకట శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎంపిఎం విద్యా సంస్థల ఛైర్మన్ మెదరమెట్ల రామ శేషగిరిరావు, ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్, గుంటూరు విజయ్ కుమార్

విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ఎఫ్ఎఫ్ఐ నిరంతరం పోరు

25వ రాష్ట్ర మహిసభలను జయప్రదం చేయండి
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్న కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యా రంగ సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్న కుమార్ అన్నారు. నరసరావుపేట పట్టణంలో ఆదివారం కామ్రేడ్ పెంచలయ్య నగర్ యుటిఎఫ్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జనరల్ బాడీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు టి.అమూల్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఈ నెల 12 నుండి 14 వ తేదీ వరకు మూడు రోజుల పాటు తిరుపతిలో జరగనున్న ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నలుమూలల నుండి 500 మంది ఎంపిక చేయబడిన ప్రతినిధులు పాల్గొని రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై, రాష్ట్ర విద్యారంగా అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేస్తారని తెలిపారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి, ఫీజు రియంబరస్‌మెంట్, స్కాలర్షిప్ సాధనకు పోరాడేందుకు సంఘాన్ని మరింత బలోపేతం చేసుకోవాలన్నారు. ఎంపిఎం విద్యా సంస్థల చైర్మన్ ఎం శేషగిరిరావు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ధైర్యం, ప్రశ్నించే తత్వం అలవడుతా యన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులలో ఒత్తిడి పెరిగి అసమానతల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఎస్ఎఫ్ఐ ఆటల పోటీలు, సేవా కార్యక్రమాలు, ఫ్రీ కోచింగ్ సెంటర్లు నిర్వహించాలన్నారు. పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ గుంటూరు విజయకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కోట సాయి కుమార్ మాట్లాడుతూ విద్య ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగు నింపుతుందన్నారు. సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కరించి మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. గిరిజన విద్యార్థుల మరణాలు రోజురోజుకీ పెరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గిరిజన విద్యార్థులకు సమస్యలు పరిష్కరించేందుకు ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేసి మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఇ.ఆంజనేయరాజు, జిల్లా గర్ల్స్ కన్వీనర్ నవిత, జిల్లా కమిటీ సభ్యులు రోహిత్, ఆనంద్, మస్తాన్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి విద్యా కేంద్రంలో షూటింగ్ సందడి

ప్రజాశక్తి-సత్తెనపల్లి



క్లాస్ రూమ్ సన్నివేశంలో చిత్ర యూనిట్

విజయ్ బంకా ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న “బోరన్ రీ -బోరన్” చిత్రంలోని క్లాస్ రూమ్ సన్నివేశా లను సత్తెనపల్లి పట్టణంలోని విద్యా కేంద్రం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆదివారం చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఫిలిం డైరెక్టర్ బంకా విజయ్ మాట్లాడుతూ పిడుగురాళ్లకు చెందిన వంగూరి జాన్ ఉపాధ్యాయునిగా చేసిన నటన విద్యార్థులను కడుపుబ్బ నవ్వించి హాస్యాన్ని పండించిందని అన్నారు. జూనియర్ రాజశేఖర్‌గా పేరుందిన అబ్బూరు గ్రామానికి చెందిన మల్లవరపు రమేష్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించారని తెలిపారు. సత్తెనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల నటులు జొన్నలగడ్డ రత్నరాజు, వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు నటించారు. ఇటీవల నకరికల్లు మండలం గుల్లపల్లి ఇటుక బట్టీల ప్రాంతంలో కొన్ని సన్నివేశాలను చిత్రీకరించామని పిడుగురాళ్ళకు చెందిన సినీ నటులు రామకోటయ్య పోటీపడి నటించారన్నారు. “బోరన్ - రీ బోరన్” అనే డెమో ఫిలిం తనకు మంచి పేరు తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన సంవత్సర కానుక గా జనవరి 2026 లో ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. క్లాస్ రూమ్ సన్నివేశాలను చిత్రీకరించుకునేందుకు అవకాశం కల్పించి ప్రోత్సహించిన విద్యా కేంద్రం ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ దివ్యకోలు వెంకటేశ్వరరావుకి, హెచ్‌మాస్టర్ నారాయణకి, ఉపాధ్యాయినులకు, విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పేదల ఆరోగ్యమే కూటమిప్రభుత్వ ప్రాధాన్యత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పేదల ఆరోగ్యరక్షణ కోసం అందించే ఉచిత వైద్యసేవలే తమకు, తమ ప్ర భుత్వానికి ఎక్కువ సంతృప్తి నిస్తాయని, ప్రజారోగ్య రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యతని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక పత్తిపాటి గార్డెన్స్‌లో 39వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే పుల్లారావు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం చంద్రబాబు పిలుపు మేరకు పీ-4 కార్య క్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థలు,ప్రముఖ వై ద్యుల సహాయ సహకారాలతో పేద, మధ్య, దిగువ తరగతి వర్గాలకు నాణ్యమైన వైద్యసేవల్ని ఉచితంగా అందించ డాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్‌కు దక్కిన వరంగా భావిస్తోందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నిర్వాహకులు రామాంజనేయులు, కంచర్ల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, షేక్ మస్తాన్‌వలి, కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

నేడు లగడపాడులో ప్రజల నుంచి అర్జీల సేకరణ

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని లగడపాడు గ్రామంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సోమవారం ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారని టిడిపి మండలాధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, కోటపాటి నాగమల్లేశ్వరరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని వారు కోరారు. ఆ గ్రామస్తులు మాత్రమే పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

విద్యా రంగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

మహా సభలో పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. మోహనరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మాట్లాతున్న యుటిఎఫ్ నాయకులు

ఇన్ సర్వీసు ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించి దీనిపై పార్లమెంట్ లో చట్ట సవరణ చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. మోహనరావు డిమాండ్ చేశారు. ఆదివారం నరసరావుపేటలో యుటిఎఫ్ నరసరావుపేట ప్రాంతీయ శాఖల మండల మహాసభకు జిల్లా సహాధ్యక్షురాలు ఏ. బాగేశ్వరి అధ్యక్షతన జరిగింది. మోహనరావు మాట్లాడుతూ బోధనేతర పనులు రద్దు చేసి అసెస్మెంట్ బుక్ విధానాన్ని పున్ణసమీక్ష చేసి రద్దు చేయాలన్నారు.ఎస్ఎస్.సి 100 రోజుల ప్రణాళికలో ప్రభుత్వ సెలవు దినాలను మినహాయించాలని గత ఏడాది పని చేసిన కాలానికి సిసిఎల్ మంజూరు చేయాలన్నారు.ఉద్యోగులు ఉపాధ్యాయులకు రావాల్సిన రూ 25 వేల కోట్ల బకాయిలు చెల్లించాలన్నారు. ఆయా సమస్యలు పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. యుటిఎఫ్ నరసరావుపేట ప్రాంతీయ శాఖలైన నరసరావుపేట పట్టణం, మండలం, నకరికల్లు, రొంపిచర్ల మండలాల నూతన కౌన్సిల్ సభ్యుల ఎన్నికలు జరిగాయి. ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సుందరరావు, పల్నాడు జిల్లా కోశాధికారి ఎం.రవి బాబు తదితరులు పాల్గన్నారు.యుటిఎఫ్ నరసరావుపేట నూతన గౌరవాధ్యక్షులుగా జి వెంకటేశ్వర రావు, అధ్యక్షులుగా మస్తాన్ షరీఫ్, సహధ్యక్షులుగా వి.మోహన సుబ్బరాయ శర్మ, కె.శివ పార్వతి, ప్రధాన కార్యదర్శిగా డి.కోటేశ్వరరావు, కోశాధికారిగా డి. శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.

నిధులు కేటాయించి గుంటూరు ఛానల్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

గుంటూరు చానల్ పర్చూరు వరకు పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి, పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు . ఆదివారం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి సి.పి.ఎం. మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 50 గ్రామాలకు సాగునీరు, త్రాగునీరు అందించే, గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించాలని దీర్ఘకాలంగా ఆందోళన జరుగుతుందని, గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వాలు తాము అధికారం



మాట్లాడుతున్న పాశం రామారావు

లోకి వస్తే నిధులు కేటాయించి ,పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినా, ఆచరణలో అమలు జరగలేదని చెప్పారు. ఇటీవల భూసేకరణకు నిధులు కేటాయించినట్లు ప్రకటించినా, గ్రామసభలు జరిపి భూసేకరణకు ఏకాభిప్రాయం తీసుకురావడంలో విఫలమయ్యారని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ,ఒకేసారి భూసేకరణకు 120 కోట్లు కేటాయించాలని కోరారు. నల్లమడ ఆధునీకరణకు నిధులు కేటాయించాలని, నల్లమడ కరకట్టలను వెడల్పు చేసి పటిష్ట పరచాలని కోరారు.రమేష్ బాబు మాట్లాడుతూ, వరి ధాన్యాన్ని ,పత్తిని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. వరి ధాన్యం 75 కిలోలు బస్తా 1,792 రూపాయలకు కొనుగోలు చేయాల్సి ఉండగా, ప్రైవేటు వ్యాపారులు కేవలం 1,300 రూ.లకే కొనుగోలు చేస్తున్నారని అన్నారు.మొంథా తుఫాన్ ఫలితంగా పత్తి పంట దెబ్బతిని, దిగుబడి పూర్తిగా తగ్గిందని, తేమశాతం పేరుతో ప్రైవేటు వ్యాపారులు 5 వేలకే కొనుగోలు చేస్తున్నారని ,సి.సి.ఐ. ద్వారా 8,150 రూపాయలకు కొనుగోలు చేయాలని కోరారు. సమావేశంలో సి.పి.ఎం .నాయకులు జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు ,ఫణిదపు భువనేశ్వరి, నల్లమోతు రాజేంద్ర ,షేక్ షమీ,మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



500 మందితో నృత్యప్రదర్శన చేస్తున్న కూచిపూడి కళాకారులు

ఆకర్షించిన చిన్నారుల కూచిపూడి ప్రదర్శన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక రామకృష్ణకవి కళాక్షేత్రంలో చిన్నారులు ప్రదర్శిస్తున్న మహానాట్య నీరాజనం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆదివారం స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో 500 మంది విద్యార్థులతో ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు మయూరాలు పురివిప్పి నాట్యం చేస్తున్నట్లు సందర్శకులను తన్మయత్వంలోకి తీసుకెళ్ళాయి. బల్లిమంత శివరామకఅష్ణ ఫౌండేషన్, రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి సంయుక్తంగా తెనాలిలో రెండురోజులపాటు నిర్వహిస్తున్న తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవాలు ఆఖరి రోజుకు చేరుకున్నాయి. సీతాకోకచిలుకలు పువ్వుల మధ్యన విహరిస్తూ చుట్టూ ఉన్న సందర్శకులను నృత్యంలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రదర్శనలు ఆనంద డోలికల్లో ముంచెత్తాయి. చిన్నారి కళాకారిణిలు పలుకుతున్న హావభావాలు, ముఖకవళికలు, లయబద్ధమైన అడుగులు, నెమలి వంటి అందమైన హస్తముద్రలు, భంగిమలు వీక్షకులను సంబ్రమాశ్చర్యంలో ముంచెత్తాయి. నృత్య ప్రదర్శనలు మయూరాలు పురివిప్పి నాట్యం చేస్తున్నట్లు, సీతాకోకచిలుకలు జనసంద్రంలో చుట్టూ ఎగురుతున్నట్లు కనువిందు చేస్తున్నాయని కార్యక్రమ నిర్వాహకులు చందు సుబ్బారావు, బల్లిముంత కఅష్ణ మాస్టారు పేర్కొన్నారు. నాట్య గురువులు నిర్మల రమేష్, వెంకటలక్ష్మి, రంగనాయకి, వసంత దుర్గ, బాల త్రిపుర సుందరి, యామిని, రామచంద్ర మూర్తిలను పలువురు అభినందించారు.

రైతులను కోలుకోలేని దెబ్బతీస్తున్న ప్రభుత్వ విధానాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రైతులు, కౌలు రైతులను ప్రభుత్వ విధానాలు కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి విమర్శించారు. తెనాలి మండలంలోని తేలప్రోలు, నేలపాడు గ్రామాల్లో రైతులను ఆదివారం ఆయన కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కౌలు రైతులు మహబూబ్ ఖాన్, వంపుగళ్ళ ఏసుబాబు, షేక్ గౌస్‌లు మాట్లాడుతూ గత సంవత్సరం 40 బస్తాలు దిగుబడి వస్తే ఈ ఏడాది 28 నుంచి 30 బస్తాలు లోపు దిగుబడి రావడం దురదఅష్టకరమని అన్నారు. గత మూడు రోజులగా రైతు సేవా కేంద్రాలు చుట్టూ తిరుగుతున్నా అధికారుల పనితీరు పేలవంగా ఉందన్నారు. ఎకరాకు రూ. 25 వేలు, అలాగే 25 బస్తాలు ధాన్యం కౌలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వాతావరణ మార్పులు కారణంగా ఈ ఏడాది. ఎకరానికి 10 బస్తాలు దిగుబడి తగ్గిందని పేర్కొన్నారు. ఫలితంగా రైతులు రూ. 15 నుండి రూ. 20 వేలు నష్టపోయామని తెలిపారు. అనంతరం సాంబిరెడ్డి మాట్లాడుతూ మొంథా తుపాన్ కారణంగా వరి పైరు నేలకొరిగిందని, గింజ పాలు పోసుకునే దశలో తాలు ఏర్పడుతుందని, రైతులు నష్టపోతారని అధికారులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తెలియజేసిన పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. శాస్త్రవేత్తలు జిల్లాలో పర్యటించి ఐదు శాతం లోపు మాత్రమే నష్టం ఉంటుందని నివేదికలు పంపగా కనీసం నష్టపోయిన పొలాలను పరిశీలించి నమోదు చేయక పోవడం అన్యాయమన్నారు. రైతు సేవా కేంద్రాలు నాణ్యత ప్రమాణాలు పేరుతో రైతులను దళారులు దోచుకోవటానికి ప్రభుత్వం కారణమైందని ఆయన విమర్శించారు.



కళ్లాల వద్ద రైతులతో మాట్లాడుతున్న సాంబిరెడ్డి

పూర్వ విద్యార్థుల వన సమారాధన...

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పెదవడ్లపూడి డీబీఎన్ గార్డెన్‌లో ఆదివారం మంగళగిరి సీకే హైస్కూల్‌లో 1982-83 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఐదవ వన సమారాధన కార్యక్రమం జరిగింది. వివిధ ప్రాంతాల్లో వివిధ వృత్తులు, వ్యాపారాలు, ఉద్యోగాలలో స్థిరపడిన 42 సంవత్సరాల క్రితం నాటి బాల్య మిత్రులు ఒకచోటకు చేరి, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ, ఆనందోత్సవాలతో గడిపారు. ఈ సందర్భంగా వీజే విద్యాసంస్థల డైరెక్టర్, పూర్వ విద్యార్థి ప్రగడ రాజశేఖర్ మాట్లాడారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ మళ్లీ జీవితంలో నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్ళటానికి పూర్వ విద్యార్థుల కలయిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అందరూ రకరకాల వఅత్తులు, ఉద్యోగాలాల్లో స్థిరపడి ఉన్నారని, ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉపయోగపడటానికి ఇది ఒక వేదికగా ఉందన్నారు. భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు, విద్య నేర్చుకున్న విద్యాలయం అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని సమావేశం నిర్ణయించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోవాడ దుర్గారావు, జగన్నాథం పార్థసారథి, కే చంద్రశేఖర్, కమతం శ్రీను, మునగపాటి సీతయ్య, గద్దె రత్నాకర్, మంద్రు శ్రీనివాసరావు, యేమినేని సాంబశివరావు, సింహాద్రి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వన సమారాధనలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రూపాయి విలువ పతనానికి ప్రభుత్వ విధానాలే కారణం

ప్రజాశక్తి - మేడికొండూరు

ప్రపంచ వాణిజ్యంలో అమెరికన్ డాలర్ ఆదిపత్యం కొనసాగుతుందని డాలర్ తో పోలిస్తే మన కరెన్సీ రూపాయి విలువ ఘోరంగా పతనానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలే ముఖ్య కారణమని మధ్యతరగతి సంఘాల జిల్లా కన్వీనర్ వీవీకే సురేష్ అన్నారు. బహిరంగ అధ్యయన వేదిక మేడికొండూరు శాఖ ఆదివారం సాయంత్రం "రూపాయ విలువ పతనం ప్రజలపై ప్రభావం" అనే అంశంపై స్టడీ సర్కిల్ జరిగినది. ఈ కార్యక్రమానికి ఎం.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ముఖ్య వక్తగా హాజరైన సురేష్ ప్రసంగిస్తూ జిడిపి పరిణామములో మన దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 4వ స్థానంలోకి చేరుకుందని ప్రభుత్వం పెద్దలు తీవ్ర ప్రచారం సాగిస్తున్న క్రమంలో కోట్లాదిమంది ప్రజలు జీవన స్థితిగతులు దుర్భర స్థితిలో ఉన్నాయన్నారు.చమురు బంగారం వండి సరుకుల దిగుమతులపై ప్రభుత్వ నియంత్రణ కొరవడిందని, ఉత్పత్తి రంగాన్ని నిర్లక్ష్యం చేయటం,అమెరికా అనుకూల వాణిజ్య విధానం ఫలితంగా మన రూపాయి విలువ దిగజారిందని అన్నారు. గత సంవత్సర కాలంలో సుమారు 1.5 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు విదేశాలకు తరలిపో యాయని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పన, కనీస వేతనాలు అమలు వంటి నిర్దిష్టమైన ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలవల్లనే మన ఆర్థిక వ్యవస్థను కరెన్సీని కాపాడుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ, షేక్ మహమ్మద్ జానీ, ఎం.సుబ్బయ్య, జి.రాధాకృష్ణ, వి. పురుషోత్తమ రాజు.ఎన్ బుజ్జి, జగ్గయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సురేష్



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

369వ రోజుకి చేరిన సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 369 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. దీక్షల్లో బొందలపాటి నవనీతం, జి.అన్నమ్మ, వి.లక్ష్మి, గండికోట దుర్గమ్మ, వి.రిబ్కా కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ సుభాని, తుపాకుల నాగేశ్వరావు, వై.సాంబశివరావు, అంకయ్య, డి.నాగేశ్వరావు, బాషా, హగ్గయ్య, సూర్యప్రకాష్ పాల్గొన్నారు. దీక్ష శిబిరం వద్ద కార్మికులు అనారోగ్యాంతో మృతిచెందిన కార్మికుడు సత్యనారాయణకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్టీవెన్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం యాజమాన్యం కార్మికుల సమస్య పరిష్కరించకపోవడం వల్లే, ఆర్థిక ఇబ్బందులు తాళలేక సత్యనారాయణ మృత్యున్నాడని తెలిపారు. ప్రభుత్వం స్పందించి కార్మికులకు రావాల్సిన నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.

17 మందికి ఉత్తమ ఉపాధ్యాయు పురస్కారాలు : యుటిఎఫ్

ప్రజాశక్తి - చేబ్రోలు

మండంలో 17 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డులు అందజేయనున్నట్లు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకటేశ్వరావు ఆదివారం తెలిపారు. దీనిని లగడపాటి సీతారామయ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్, యుటిఎఫ్ మండల కమిటీ తెలిపింది. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 2025 ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారోత్సవ సభ స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో సోమవారం సాయంత్రం జరుగుతుందని లగడపాటి సీతారామయ్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ లగడపాటి వేణుగోపాల్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు తెలియజేశారు. సభకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, దీప్తి పబ్లికేషన్స్ అధినేత డాక్టర్ అడ్డాల ఆంజనేయులు, ఆర్ విట్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వి.లక్ష్మయ్య హాజరవుతారని తెలిపారు. అవార్డు ప్రధానోత్సవ సభకు మండలంలోని ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయోభిలాషులు, అవార్డు గ్రహీతలతో పాటు వారి కుటుంబ సభ్యులు మిత్రులు అందరూ హాజరు కానున్నట్లు తెలిపారు.



గంథాలయ వారోత్సవాలలో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్‌లు అందజేస్తున్న రావి శారద

అరవింద స్కూల్‌ను సందర్శించిన రాష్ట్ర గ్రంథాలయ కార్యదర్శి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సర్వోత్తమ గ్రంథాలయ సెక్రటరీ రావి శారద ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద సిబిఎస్‌సి స్కూల్ ను శనివారం సాయంత్రం సందర్శించారు. అనంతరం గ్రంథాలయ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో అరవింద హై స్కూల్ ప్రిన్సిపల్ ఇంద్రాణి, లైబ్రేరియన్ రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని : సిఐటియు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులుకి సమస్యలతో కూడిన వినతి పత్రం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులు చేసే పనిని వర్క్ ఔట్‌సోర్సింగ్ పేరుతో ప్రైవేట్ కాంట్రాక్టులకు కాంట్రాక్టు ఇవ్వబోతుందని దీని వలన కార్మికులకు పని భద్రత పోతుందని ,కార్మికుల అంకెలు కుదిస్తుందని విమర్శించారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సొంత జిల్లాలో అమలు చేయడానికి ప్రయత్నిస్తే, అక్కడ పారిశుద్ధ కార్మికుల అడ్డుకొని పోరాటం చూసి తిప్పుకొట్టగలిగారని, రకరకాల జీవోలు ఇచ్చిదొడ్డిదారిన తన అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని దీన్ని కార్మికులందరూ ఐక్యంగా



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కార్మికులకు పని గంటల పెంపుదల చేయడానికి ప్రభుత్వం జీవోలు తెచ్చిందని, కార్మిక చట్టాలు అమలు చేయకుండా లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికుల శ్రమను, యజమానులకు దోసి పెట్టే విధానాలను అమలు చేస్తుందని, భవిష్యత్తులో పనిగంటలు పెంపుదలకు వ్యతిరేకంగా పోరాడాలని, స్వర్ణకారులకు డిమాండ్లు అమలు చేయాలని, సందరరేగా రావాల్సిన అరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని, చనిపోయిన లేదా రిటైర్ అయిన వారి స్థానంలో వారి పిల్లలకి ఉద్యోగాలు కల్పించాలని, గత 20 బి30 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్ కార్మికులకు 13000 మాత్రమే వేతనం ఇస్తున్నారని, వారికి 21 వేతనం అమలు చేయాలని , కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, పండగ సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు నాయకులు బత్తులు వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్మికులు కుంభ కొండలు, కంపా రోశమ్మ లక్ష్మయ్య, రామారావు, పార్వతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సిఐటియు 18 అఖిలభారత మహాసభల సందర్భంగా ఆదివారం పట్నంలోని పిలుట్ల రోడ్డు నందు భవన నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సిలార్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తుందని సంక్షేమ బోర్డును తిరిగి అమలు చేయాలని ప్రభుత్వ ఫలాలు కార్మికులకు అందేలా చేయాలని లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. అనంతరం జాతీయ మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు తెలకపల్లి శ్రీనివాసరావు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో సేవలందిస్తున్న డాక్టర్లు

ఘనంగా శ్రీవిద్య హాస్పటల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి లోని శ్రీవిద్య హాస్పటల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హాస్పటల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా హాస్పటల్ వైద్యులు డాక్టర్ కాట్రాజు చిరంజీవి, డాక్టర్ తడవర్తి నాగశ్రీవిద్యులు రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాట్రాజు చిరంజీవి మాట్లాడుతూ మూడు నెలలకు సంబంధించిన షుగర్ పరీక్షలు, ఎముకల సాంద్రత పరీక్షలు, మరియు 4 వేల రూపాయల వరకు ఖర్చు అయ్యే ఇతర వైద్య పరీక్షలను ఈ వైద్య శిబిరంలో ఉచితంగా చేసి వారికి అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, అధిక సంఖ్యలో రోగులు పాల్గొన్నారు.



శిబిరంలో పాల్గొన్న రోటరీ సభ్యులు, స్థానికులు

మెగా కంటి వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - దుర్గి

రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా దుర్గి లోని జిల్లా పరిషత్ పాఠశాలనందు నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో దుర్గి చుట్టు ప్రక్కన గల అనేక గ్రామాల నుండి కంటి సమస్యలు గల వారు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది. వీరిని డాక్టర్ జోష్ణ డాక్టర్ చరితలు వారి వైద్య బఅందం కంటి పరీక్షలు నిర్వహించి అవసరమయినటు వంటి వారిని కంటి శుక్ల ఆపరేషన్ల కోసం కాకానిలో గల శంకర కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు సత్యప్రాసద్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ఇటువంటి వైద్య పరీక్షలు నిర్వహించి, ఎనలేని సేవలు అందిస్తున్న శంకర కంటి ఆసుపత్రి వారిని రోటరీ రోటరీ సెక్రెటరీ కోటేశ్వరరావు, ట్రెజరర్ యనమదల వెంకట్రామయ్యలు అభినందించారు. ఆపరేషన్ జరగకముందు, జరిగిన తర్వాత తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను జిల్లా 3150 డిస్ట్రిక్ట్ డిసీజెస్ ప్రివెన్షన్ చైర్మన్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, డాక్టర్ దశరథ్ చౌహన్ వివరించారు. పటాన్ నాగూర్ వలి కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల మృతి బాధాకరం

ప్రజాశక్తి - వినుకొండ

నూజెండ్ల మండలం ములకలూరు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు చిలకలూరిపేట హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తూ మృతి చెందడం అత్యంత బాధాకరనమి మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విషాద ఘటనలో మొత్తం ఆరుగురు విద్యార్థులు ఉండగా, వారిలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, వారిలో వినుకొండ నియోజకవర్గం చెందిన ములకలూరు గ్రామానికి చెందిన యశ్వంత్ సాయి, వాసుతో పాటు వినుకొండ రూరల్ మండలం శివాపురం గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి చనిపోవడం హృదయ విదారకరమన్నారు.

10 నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గుత్తా కవిత, రాము

ప్రజాశక్తి - పెదకూరపాడు

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా మాణిక్యాలను రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి ప్రోత్సహించి వారికి ఆర్థికంగా ఊతమిచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న పెదకూరపాడు జిఆర్‌సిఆర్‌కె శ్రీచైతన్య పాఠశాల మరోమారు రాష్ట్ర స్థాయి పోటీలకు సంసిద్ధమైంది. రాష్ట్ర శాప్ ఛైర్పర్సన్ రవినాయుడు పర్యవేక్షణలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహకారంతో ఈనెల 10వ తేదీ నుండి 12వరకు నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కే శ్రీచైతన్య పాఠశాలలో రాష్ట్ర స్థాయి అండర్-20 క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గుత్తా కవిత, రాము ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పురుషుల విభాగంలో మందడి శివరామ కాళిబాబు మెమోరియల్ వారి సహకారంతో డై నైట్ పోటీలు నిర్వహిస్తున్నామని, అండర్-20 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో రాయపూడి పాపయ్య-వెంకటసుబ్బమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు పురుష, మహిళల విభాగంలో నిర్వహిస్తున్నామన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ పురుష విభాగంలో తూములూరి ఆదినారాయణ మెమోరియల్ ఆధ్వర్యంలో పోటీలు ఉంటాయన్నారు. వివిధ జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు జిఆర్‌సిఆర్‌కే శ్రీ చైతన్య పాఠశాల తరపున ప్రత్యేక వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. జట్ల నమోదుకు, క్రీడలపై ఆశక్తి ఉన్నవారు 81799 28966, 98663 83078, 96668బి43901 సంప్రదించాలన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

వైఎస్ఆర్‌సిపి మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా షేక్ బాజీలి

ప్రజాశక్తి - నకరికల్లు

వైఎస్ఆర్సిపి మైనారిటీ విభాగం పలనాడు జిల్లా కార్యదర్శిగా నకరికల్లు చెందిన షేక్ బాజీ ఎంపికయ్యారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి లోని కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ప్రకటించిన జాబితాలో పార్టీ అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్న నకరికల్లుకు చెందిన షేక్. బాజీకి చోటు లభించింది. ఈ సందర్భంగా మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన షేక్. బాజీ మాట్లాడుతూ తన నియామకం పట్ల సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడే వారికి సముచిత స్థానం కల్పిస్తారని అన్నారు. బాజీకి పలువురు నాయకులు కార్యకర్తలు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

శనగ సాగుకు అనుకూలం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆరుగాలం శ్రమించే రైతన్నకు నష్టాలు, కష్టాలు తప్పడం లేదు. ఇటీవల మొంథా తుఫాను ప్రభావంతో ప్రత్తి పంటకు కొంత మేర నష్టం వాటిల్లగా భూమిలో తేమ పెరగడం ప్రస్తుత వాతావ రణం అనుకూలంగా ఉండడంతో రభీ పంటలకు అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రైతులు ప్రధాన పంటగా పప్పు శనగ సాగుపై దృష్టి సారించారు. సాధారణంగా వర్షంపై ఆధార పడి సాగు చేసిన శనగ పంటకు ప్రస్తుతం నాగార్జున సాగర్ జలాశయంలో నీటి లభ్యత ఆశాజనకంగా ఉండడంతో రభీలో తక్కువ పెట్టుబడి, తెగుళ్ల తట్టుకుని 90 రోజుల వ్యవధిలోనే దిగుబడి ఇచ్చే శనగ పంటపై రైతులు మొగ్గ చూపుతున్నారు. రైతుల ఆశక్తిని దృష్టిలో పెట్టుకుని 25 శాతం రాయితీతో విత్తన శనగలు పంపిణీ చేస్తుంది. సమయానికి తగినంత ఎండ, చివరిలో చల్లని వాతావరణం ఉంటే శనగ దిగుబడి అంచనాలను మించి ఉండే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

10 వేల హెక్టార్లలో శనగ సాగు...

పల్నాడు జిల్లాలో ఇప్పటికి 2 వేల హెక్టార్లలో సాగు చేసిన శనగ పైరు ఆశాజనకంగా ఉంది. మరో 7 నుండి 8 వేల హెక్టార్లలో సాగు చేసేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. ప్రస్తుతం శనగ సాగుకు వాతావరణం కూడా అనుకూలంగా ఉందని సూచించారు.



జగ్గారావు

మొక్కజొన్న పొలాలను పరిశీలించిన ఏవో

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొచ్చర్ల గ్రామంలో మొక్కజొన్న పొలాలను ఏవో ఆర్.రామారావు ఆదివారం పరిశీలించారు. గ్రామానికి చెందిన రైతులు మొక్కజొన్నను సాగు చేసేందుకు పొలాలను సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో వర్షాల ప్రభావంతో పొలాలలో ఏపుగా గడ్డి పెరగటంతో గడ్డిని నిర్మూలించేందుకు స్థానికంగా ఉన్న ఎరువులు, పురుగుమందుల దుకాణం నిర్వాహకుడు వద్ద రైతులు గడ్డి మందు (జిట్సు) కొనుగోలు చేశారు. అయితే దుకాణం నిర్వహకుడు నేలపై గడ్డి మందు ప్రభావం నాలుగైదు రోజులు మాత్రమే ఉంటుందని రైతులకు భరోసా ఇచ్చాడు. రైతులు గడ్డి మందు పిచికారి చేసిన రెండు వారాల అనంతరం పొలాలను దున్ని మొక్కజొన్న విత్తనాలను నాటారు. పదిహేను రోజుల తరువాత మొక్కలు ఎరుపు రంగుగా మారి వాడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీని ప్రభావంతో సుమారు పదిమంది రైతులు యాభై ఎకరాలలో పంటను



పంటను పరిశీలిస్తున్న ఏవో

నష్టపోతున్నారు. సమాచారం అందుకున్న ఏవో ఆర్ రామారావు మొక్కజన్న పొలాలను పరిశీలించారు. పురుగుమందుల దుకాణం నిర్వాహకులను పొలాల వద్దకు పిలిపించి మాట్లాడగా వారు మాత్రం గడ్డి మందు ప్రభావం నాలుగైదు రోజులు మాత్రమే ఉంటుందని చెబుతుండగా మందు పిచికారి చేయని పొలాలలో మొక్కజొన్న మొక్కలు బాగా ఉన్నాయని గడ్డి మందు



ఎరువుపు రంగులోకి మారిన మొక్కజొన్న పంట, రైతులు వాడిన మందు (ఇన్‌సెట్‌లో)

పిచికారి చేసిన పొలాల్లో మాత్రమే మొక్కలు ఎండిపోతున్నాయని రైతులు ఆరోపించారు. నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా పంట పొలంలో నీరు పెట్టి రెండు శాతం యూరియా 10 ట్యాంకులు ఒక ఎకరానికి వారం రోజులపాటు, మరొక వారం రోజులు 13.0.45 మరియు ఏమినో ఆసిడ్స్ పిచికారి చేసినట్లయితే మొక్కలు 20 రోజులలో సాధారణ స్థితికి వస్తాయని రైతులకు ఏవో సూచించారు.

జీవనశైలి మార్పుల వల్లే జీర్ణవ్యవస్థకు అవస్థలు

ప్రజాశక్తి-గుంటూరు

మన ఆరోగ్యం విషయంలో జీర్ణ వ్యవస్థ చాలా ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అలాంటి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని గుంటూరు మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ షేక్ నాగూర్ బాషా అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆరోగ్య సభలో డాక్టర్ నాగూర్‌బాషా మాట్లాడుతూ జీర్ణకోశ సమస్యలకు నేడు అధునాతన ఔషధాలు, చికిత్సా విధానాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎండోస్కోపి పరీక్ష ద్వారా పొట్టలో అల్సర్, ఇన్ఫెక్షన్స్, గ్యాస్, క్యాన్సర్ సమస్యలను గుర్తించి సరైన సమయంలో వైద్యం అందించడం ద్వారా సమస్య పెద్దది కాకుండా చేయవచ్చన్నారు. సాధారణంగా త్రేపులు, కడుపుబ్బరం, అపాన వాయువులు ఎక్కువగా రావడం ఛాతిలో నొప్పి లాంటి లక్షణాలు కనపడినప్పుడు అవి గ్యాస్ ట్రబుల్ లక్షణాలుగా గుర్తించి వెంటనే గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టును సంప్రదించాలన్నారు. ఎడమవైపు చాతిలో నొప్పి, చేయి జాలు, మెడ, దవడల జాలు లాంటి లక్షణాలు కనబడితే వెంటనే కార్డియాలజిస్టును కలవాలన్నారు. మలబద్ధకం సమస్య



మాట్లాడుతున్న డాక్టర్ నాగూర్ భాషా

గురించి తెలియజేస్తూ పెద్దవారిలో పేగుల కదలికలు తగ్గటం వల్ల ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుందన్నారు. మనం తినే ఆహారం వల్ల కూడా మలబద్ధక సమస్య తలెత్తుతుందని, ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే సరిపడా నీరు తాగుతూ, తీసుకునే ఆహారంలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో పొట్టలో ఎటువంటి ఇబ్బందులు నైనా పసికట్టే విధంగా ఎండోస్కోపీ అల్ట్రా సోనిగ్రఫీ పరీక్ష అందుబాటులోకి వచ్చిందన్నారు. కామెర్లు గురించి వివరిస్తూ పసరుతిత్తులలో రాళ్లు అడ్డుపడినా, రక్తంలో మార్పులు వచ్చినా, లివర్ వాపు కనిపించినా కామెర్లు వస్తాయని, అటువంటి వారు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టును సంప్రదించాలన్నారు. ఫ్యాటీ లివర్ గురించి వివరిస్తూ లివర్‌లో కొవ్వు ఎక్కువగా చేరడం వల్ల ఈసమస్య తలెత్తుతుందని, మద్యపానం అలవాటు ఉన్నవారిలో, ఒబేసిటీ ఉన్నవారిలో, ఎక్కువ కాలం మధుమేహంతో బాధపడే వారిలో ఈఫ్యాటీ లివర్ సమస్య తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. లివర్ దెబ్బ తింటే దెబ్బతిన్న భాగం వరకు తీసివేయవచ్చని, మళ్లీ లివర్ పునరుత్పత్తి అయ్యే లక్షణం ఉందని తెలిపారు. ఒకవేళ లివర్ పూర్తిగా చెడిపోతే అదే గ్రూపు రక్తం కలిగిన వేరొక వ్యక్తి నుండి లివర్ లో కొంత భాగాన్ని తీసి అమర్చవచ్చునన్నారు. అనంతరం డాక్టర్ షేక్ నాగూర్ భాషాను అవగాహన సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ ఆరోగ్య సభకు టీవీ సాయిరాం కోఆర్డినేటర్ గా వ్యవహరించగా, రాడికల్ హ్యూమనిస్ట్ నాయకుడు కే చంద్రశేఖర రావు, విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ ప్రసాద్ రావులు పాల్గొని ప్రసంగించారు.

నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన "నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదివారం ప్రారంభించారు. మాధవి మాట్లాడుతూ, నేటి సమాజంలో ప్రతి ఒక్కరికీ సెల్ఫ్ డిఫెన్సు ఎంతో అవసరమని, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ సాధన వలన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానసిక స్థైర్యం పెంపొందుతాయని తెలిపారు. పిల్లలు క్రీడలను కేవలం డిఫెన్స్ కోసం మాత్రమే కాకుండా జీవితాన్ని శాంతంగా, నియమపాలనతో నడిపించే విలువైన శిక్షణగా స్వీకరించాలని ఎమ్మెల్యే సూచించారు. గత 25 సంవత్సరాలుగా పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందించి నేషనల్ స్థాయికి తీసుకెళ్తున్నందుకు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ సురేష్ ని మరియు నిర్వాహక బ ందాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఛాంపియన్షిప్ ద్వారా గుంటూరు పిల్లలు దేశవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుకునే అవకాశాలు లభిస్తున్నాయని, మరిన్ని యువతను మార్షల్ ఆర్ట్స్ వైపు ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కార్యక్రమంలో పొదిలి వాసు, పోపురి నరేంద్ర, చింతకాయల శివ, బైరీ కళ్యాణ్ , లలిత శాస్త్రి మరియు బాలబాలికలు, ట్రైనర్లు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




మీడియాతో మాట్లాడుతున్న తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

వ్యవసాయంలో పంచసూత్రం పథకం ద్వారా విప్లవాత్మక మార్పు

ప్రజాశక్తి మంగళగిరి

మార్కెట్ కమిటీలను ప్రజా సేవా దక్పథంతో నడపాలని, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయేందుకు సంయుక్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అసోసియేషన్ నాయకులు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం మంగళగిరి బైపాస్ రోడ్డులోని ఆర్.ఆర్.ఆర్. కన్వెన్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అసోసియేషన్ల ఆత్మీయ సమ్మేళనం ఉమ్మడి కూటమి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అగ్రి కార్పొరేషన్ వైస్ చైర్మన్, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ చైర్మన్ల నియామకాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక శాసనసభ్యులు ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడుకు అభినందనలు తెలియజేశామని అన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే దిశగా ఈ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు వివరించారు.వ్యవసాయాన్ని పూర్తిస్థాయిలో లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు లాభం చేకూర్చే దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పంచసూత్రం" పథకం విప్లవాత్మక మార్పులకు దోహదపడుతుందని పేర్కొన్నారు. నవంబర్ 24 నుండి డిసెంబర్ 3 వరకు ప్రభుత్వ యంత్రాంగం ప్రతి ఇంటికి చేరుకుని రైతులకు లాభసాటి వ్యవసాయం, రైతన్న మీకోసం పథకాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండా ప్రవీణ్ కుమార్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రా వాసు,పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, భీమవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ కె ర సి రాజు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ,నర్సీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట రమణ, గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ 13వ వార్షికోత్సవం

ప్రజాశక్తి పొన్నూరు

అనాధలను ఆదరించి ఆదుకోవాలని డాక్టర్ శివకుమార్ పేర్కొన్నారు. హెల్పింగ్ హాండ్స్13 వ వార్షికోత్సవ సందర్భంగా నిడుబ్రోలు శాంతోమ్ కరుణాలయంలో ఏర్పాటు చేసిన ప్రేమ విందు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అనాధల కొరకు స్వచ్ఛందంగా హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న తోడ్పాటును ఆయన కొని ఆడారు. ఈ కార్యక్రమానికి చల్లా వెంకట్రామిరెడ్డి అధ్యక్షత వహించగా హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు దొప్పలపూడి రాజు మాట్లాడుతూ ఈనెల నిడుబ్రోలు శాంతోమ్ కరుణాలయము నందు జరిగిన ప్రేమ విందు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ సి.కీర్తి మాట్లాడుతూ పేదలు అనాధలకు శాంతం కరుణాలయం, హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ బాజీ సాహెబ్ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు చేస్తున్న సేవలలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 400 మంది అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు డి రాజుకు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చల్ల వెంకట్రామిరెడ్డి, శివరామిరెడ్డి, బాలకష్ణారెడ్డి, అంబటి పూర్ణ ,హేమంత్, సుధాకర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి తెనాలి

రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో దుండిపాలెం గ్రామంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం, రోటరీ చారిటబుల్ ట్రస్ట్, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో నల్లమోతు మృత్యుంజయ ప్రసాద్, సుచేత సహకారంతో నిర్వహించిన శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. మందులు ఉచితంగా పంపిణీ చేశారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి దిశానిర్దేశం చేశారు. క్లబ్బు అధ్యక్ష కార్యదర్శుల నల్లూరి వెంకటేశ్వరరావు, గుమ్మడి వెంకటనారాయణ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకటరెడ్డి, రోటరీ 3150అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, జోనల్ సెక్రెటరీ గుత్తా వెంకటరత్నం, డిస్టిక్ క్యాబినెట్ కన్నెగంటి మురళీకష్ణ, పావులూరి రాంబాబు, మల్లాది అర్జున, బత్తుల వెంకటేశ్వరరావు, నాగేందర్ రెడ్డి, ఎల్వి ప్రసాద్ సిబ్బంది వై వెంకట్, డి సరళ, వి. మాధవి, డి. జ్యోతి, ఎ. స్రవంతి, ఇంట్రాక్ట్ క్లబ్ సభ్యులు అఖిల్, పార్థ వెంకట్, గోపికృష్ణ, యోసెస్ , చేతన్ పాల్గొన్నారు.

అనారోగ్య బాధితురాలికి టిడిపి ఆర్థికసాయం

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన మాదివాడ శారద ను ఆదివారం టిడిపి నాయకులు పరామర్శించారు. ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు 15000 రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, షేక్ మస్తాన్ బి, షేక్ కుమార్, నెమలి కంటి చిన్ని, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


మందులు అందచేస్తున్న హరిబాబు, డాక్టర్ వెంకటేశ్వర్లు

వెంకటేశ్వరా ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్ల భాష్యం క్యాంపస్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వరా ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరం ప్రారంభోత్సవం భాష్యం విద్యాసంస్థల డీన్ హరిబాబు, హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఆయుర్వేదం గొప్పతనం, దాని ఉపయోగాలు తెలియజేస్తూ ప్రతి నెలా ఉచితంగా ఆయుర్వేద శిబిరం నిర్వహించాలని సూచించారు. డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేరళ పంచకర్మల గురించి, ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించారు. అనంతరం నాడీ పరీక్ష, బిపి పరీక్ష చేసి, కీళ్ల నొప్పులు, డిస్క్ సమస్యలు, సయాటికా, పక్షవాతం, మోకాళ్ల అరుగుదల, ఆస్తమా, ఎలర్జీలు, అధిక బరువు, చర్మవ్యాధులకు, సోరియాసిస్, పైల్స్, వెన్నుపూస సంబంధిత వ్యాధులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో వంద మందికిపైగా పేషెంట్లకు సుమారు రూ.1 లక్ష విలువైన మందులు ఉచితంగా అందచేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్య బృందం డాక్టర్ మోనిక, డాక్టర్ భవానీ, డాక్టర్ లోకేష్, మేనేజర్ మల్లేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.


రైతులకు ధాన్యం కొనుగోలు పత్రం అందజేస్తున్న తహశీల్దార్

కాకుమాను మండలంలో 6,766 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

కాకుమాను మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా ఏర్పాటుచేసిన ఐదు క్లస్టర్స్ లో ఇప్పటివరకు 6766.4 క్వింటాలు ధాన్యంను కొనుగోలు చేశామని తహశీల్దార్ బి వెంకటస్వామి తెలిపారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లో డబ్బులు రైతు అకౌంట్‌కి జమ చేయటం జరుగుతుందన్నారు. కనుక రైతులు అందరూ సమీప కొనుగోలు కేంద్రం లో తేమ శాతం చెక్ చేసుకుని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా 17 శాతం ఉంటే షెడ్యూల్ జనరేట్ చేసి, తర్వాత ట్రక్ షీట్ జనరేట్ చేసి రైస్ మిల్ కి పంపించటం జరుగుతుందని, కావున రైతులు అందరూ ధాన్యం కొనుగోలు కేంద్రం లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ పాల్గొన్నారు.

శివాలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం చిన్న రథం వద్ద శివ భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం మన్నెం మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ బోగి కోటేశ్వరరావు, భక్త బందం ప్రతినిధులుగంగా గుండా రామకష్ణ, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మణరావు

అంబేద్కర్ దేశానికి గర్వకారణం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ మేధావి బి.ఆర్.అంబేద్కర్ భారతదేశలో పుట్టడం గర్వకారణమని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. ఆదివారం బ్రాడీపేటలోని యుటిఎఫ్. హాల్లో అంబేద్కర్ - జాషువా - పూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బి.విల్సన్ అధ్యక్షతన అంబేద్కర్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈసభకు మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం రచించడమేగాక దేశంలోని సమస్త జీవన రంగాలలో నిరంతర కషి చేశారని అన్నారు. అంబేద్కర్ ప్రత్యేకించి స్త్రీల హక్కుల కోసం పోరాడిన స్త్రీవాదని గుర్తు చేశారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ విద్యా రంగంలో అరుదైన గుర్తింపు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సొంతం చేసుకున్నారని అన్నారు. ముంబయితోపాటు కొలంబియా, లండన్‌లోని విశ్వవిద్యాలయాల నుండి ఎన్నో డిగ్రీలు, డాక్టరేట్ పొందారన్నారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా భారత దేశానికి విశేష సేవలు అందజేశారన్నారు. స్వతంత్ర భారత దేశానికి తొలి న్యాయ శాఖ మంత్రిగా పని చేయడమేగాక హిందూ కోడ్ బిల్లు కోసం న్యాయా శాఖ మంత్రి పదవిని తణప్రాయంగా భావించి రాజీనామా చేశారన్నారు సభలో జన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, విసికె పార్టీ మహిళా విభాగం ఎపి రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ, జి.లక్ష్మీ నరసయ్య, కోయి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

104 ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తు ప్రజా సంజీవనిగా పేరుతెచుకున్న 104 వాహనాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని 104 ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు అన్నారు. ప్రజలకు సేవలు అందిస్తున్న ఉద్యోగులను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు. యూనియన్ జిల్లా సమావేశం గోరంట్ల సురేష్ కుమార్ అధ్యక్షతన ఆదివారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నారని, అరబిందో నుండి రావాల్సిన బకాయిలు గ్రాట్యువిటీ, ఎర్న్ లీవ్‌లు డబ్బులు నేటికీ చెల్లించకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అరబిందొ నుండి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రస్తుత భవ్య యాజమాన్యం కూడా ఇప్పటివరకు నియామక పత్రాలు కానీ, పే స్లీప్స్ కూడా ఇప్పటి వరకు ఉద్యోగులకు అందచేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ అధికారులు యాజమాన్యం యూనియన్ ప్రతినిధులతో మీటింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఎటువంటి అనుభవం లేని డేటా ఎంట్రీ ఆపరేటర్‌కి మందుల నిర్వహణ బాధ్యతలు తొలగించాలని అన్నారు. ఇకనైనా జీతాల వ్యత్యాసం లేకుండా చూడాలని గతంలో చెల్లించిన జీతాలలో వ్యత్యాసం సవరించి ఇప్పటివరకు కోత విధించిన డబ్బులు అరియర్ రూపంలో ఇప్పించాలన్నారు. ఉద్యోగులపై వేధింపులాపాలని డిమాండ్ చేశారు.సమస్యలపై మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాట్ల రాంబాబుకు ఇచ్చిన షోకాజ్ వెనక్కి తీసుకోవాలని, యాజమాన్యం బెదిరింపు చర్యలు సరైన కాదన్నారు.ప్రస్తుత మార్కెట్‌కు అనుగుణంగా డేటా ఎంట్రీ ఆపరేటర్‌కి జీతాలు రూ.18500లకు పెంచాలన్నారు. అదేవిదంగా 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన డ్రైవర్లకు ఆటోమెటిక్‌గా స్లాబ్ అమలు చేయాలని, ప్రతి డివిజన్‌కి ఒక బఫర్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.కార్మిక చట్ట ప్రకారం క్యాజువల్ లీవ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ హర్ష, కోశాధికారి ఐ నాగులు, నాయకులు సత్యరాజు, సుబ్బారావు, విజయ్,సురేష్, వెంకట్రావు, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ఉండే నిరుపేద రోగులను ప్రాథమిక చికిత్స అందించటమే మా లక్ష్యం అని ఆర్ఎంపి పి.ఎం.పి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవిందరాజులు అన్నారు. ఆదివారం స్థానిక అంకిరెడ్డి పాలెంలో జిల్లాలో పనిచేసే గ్రామీణ, పట్టణ ప్రాంత ఆర్.ఎం.పి. పీఎంపీల సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరా జులు మాట్లాడుతూ రోగిని ఆసుపత్రికి తీసుకు వెళ్లే లోపు ప్రాథమిక చికిత్స చేస్తున్నామన్నారు. ఆర్.ఎం.పి.ఎం.పి లకు ఫస్ట్ ఎయిడ్ చికిత్సపై శిక్షణ, సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఫెడరేషన్ సెక్రెటరీ సాంబశివరావు, ఉపాధ్యక్షులు మస్తాన్‌వలి, ఈసీ సభ్యులు సుభహాన్, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పనిచేసే ఆర్ఎంపీలు పీఎంపీలు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గంజాయి నిర్మూలనకు టాస్క్‌ఫోర్స్

డ్రోన్‌లతో నిరంతర నిఘా - 75 రోజుల్లో 150 మంది అరెస్టు

విద్యా సంస్థల నిర్వహాకులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తితో జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్





ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో గంజాయి సరఫరా, విక్రయం, వినియోగంపై పూర్తి స్థాయిలో నిఘా పెట్టామని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి "టాస్క్ ఫోర్స్" బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులే లక్ష్యంగా విక్రయాలు జరుగు తున్నాయని, విద్యా సంస్థల నిర్వహాకులు అప్రమత్త ంగా ఉండి విద్యార్థుల కదలికలను గమనించాలని, అనుమానం వస్తే వారి తల్లిదండ్రులు, పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలియజేశారు.

జిల్లాలో గంజాయి నిర్మూలనకు చర్యలు?

గత 75 రోజుల్లో గంజాయి సరఫరా, విక్రయం, వినియోగంలో పాల్గొన్న వారిలో ఇప్పటి వరకు 175 మంది వ్యక్తులను గుర్తించాం. ఇప్పటికే 150 మందిని అరెస్టు చేశాం. నమోదైన 28 కేసుల్లో సుమారు 48 కేజీల ముడిగంజాయిని, 139 గ్రాముల లిక్విడ్ గంజాయిని, 28 గ్రాముల ఎండిఎం అనే మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాం.

గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది?

గతంలో విశాఖ జిల్లా నుంచి ఎక్కువగా వచ్చేది. గత కొంత కాలంలో విశాఖ జిల్లాలో పూర్తిగా నియంత్రించారు. అక్కడ సాగును నిలిపివేశారు. ప్రస్తుతం ఒడిషా నుంచి వస్తోంది. సరిహద్దు రాష్ట్రం కావడం వల్ల ఎక్కువ మంది అక్కడ కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తెచ్చి విక్రయిస్తున్నారు. ప్రధానంగా ఒడిషా నుంచి వచ్చే వలసకూలీలను ఉపయోగించుకుని కొంత మంది వ్యాపారులు గంజాయిని జిల్లాకు తెస్తున్నట్టు గుర్తించాం.

వినియోగం ఎక్కువగా ఎక్కడ జరుగుతోంది?

విద్యా సంస్థలపై మాఫియా వారు ఎక్కువగా దృష్టిపెట్టారు. విద్యార్థులు, వైద్యులు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. ఇటీవల గుంటూరులో కొంత మంది వైద్యులు గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్టు గుర్తించాం. జిల్లాలో ఉన్న పలు విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులే లక్ష్యంగా గంజాయి సరఫరా జరుగుతోంది. ఇంజినీరింగ్, మెడికల్ కళాశాలల్లో కొంత మంది విద్యార్థులను గంజాయి మాఫియా ఆకర్షించి వారికి అలవాటుగా చేస్తోంది. ఒకరి నుంచి మరొకరికి చెయిన్ లింక్ విధానం ద్వారా సరఫరా కొనసాగుతోంది.

వినియోగం, విక్రయాన్ని నిరోధించేందుకు చర్యలు?

జిల్లా వ్యాప్తంగా గంజాయి కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, గంజాయి కేసుల్లో ఉన్న పాత నేరస్తుల కదలికలపై పటిష్ట నిఘా పెట్టాం. విస్తృత తనిఖీలు చేయిస్తూ ఎక్కడిక్కడ గంజాయి కార్యకలాపాలను అరికడుతున్నాం. అదే విధంగా "సంకల్పం - మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం" అనే కార్యక్రమాన్ని రాజధానిలోని విట్ యూనివర్సిటీలో నిర్వహించాం. విద్యాసంస్థలలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాల గురించి విదార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలు, పట్టణాలు, నగరాల శివారు ప్రాంతాల్లో, పాడుబడిన భవనాలు, గుబురు పొదలు, రాత్రి సమ యాల్లో జనారణ్యం లేని ప్రాంతాలలో ముమ్మర గస్తీ ఏర్పాటు చేసి, పటిష్ట నిఘా పెట్టి వినియోగం,విక్రయదారులను గుర్తించి అరెస్టు చేస్తున్నాం. అలాగే ఇతర మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలను కూడా నిరోధిం చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం.

రౌడీషీటర్లను రోడ్లపై నడిపించిన పోలీసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై నిరంతరం నిఘా విధించాలని తూర్పు డిఎస్‌పి అబ్దుల్ అజీజ్ అధికారులకు సూచించారు. గుంటూరు ఈస్ట్ సబ్-డివిజన్ పరిధిలోని లాలాపేట, ఓల్డ్ గుంటూరు, కొత్తపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సుమారు 150 మంది రౌడీ షీటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారిలో చట్టబద్ధ జీవన విధానాన్ని అలవర్చేందుకు అవగాహన కల్పించేందుకు పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, జిల్లా పోలీస్ కార్యాలయం మార్గంలో ప్రత్యేక మార్చ్ నిర్వహించారు. డిఎస్‌పి అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనడం వలన ఎదురయ్యే చట్టపరమైన శిక్షలు, వ్యక్తిగత భవిష్యత్తుపై వచ్చే ప్రతికూల ప్రభావాలు, కుటుంబాలపై ఏర్పడే మానసిక ఆర్థిక భారం గురించి వివరించారు. శాంతి భద్రతలను కాపాడడం పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యం అని సమాజ అభివ ద్ధికి ప్రతి పౌరుడు చట్టబద్ధతను అనుసరించడం అవసరమని సూచించారు. రౌడీ షీటర్లు జీవితాల్లో మార్పుకు అవకాశాన్ని ఉపయోగించుకుని, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవరచు కోవాలని సూచించారు. సమాజంలో ఉన్న ఉపాధి అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. లాలాపేట సిఐ శివ ప్రసాద్, పాత గుంటూరు సిఐ వెంకట ప్రసాద్, ఎస్ఐలు రహమాన్, రమేష్, సుబ్బారావు పాల్గొన్నారు.



తప్పలు చేయబోమని ప్రమాణం చేస్తున్న రౌడిషీటర్లు

ఘనంగా ఐశ్వర్య డెంటల్ క్లినిక్ ప్రథమ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక కొరిటపాడు లోని సాయిబాబా రోడ్, ఎంజి హౌస్ ఎదురుగా గల ఐశ్వర్య డెంటల్ క్లినిక్, ఇంప్లాంట్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ చీఫ్ డెంటల్ సర్జన్, ఫౌండర్ డాక్టర్ ఐశ్వర్య మాట్లాడుతూ క్లినిక్ ప్రారంభించిన అనతి కాలంలోనే నగర ప్రజల మన్ననలు పొందటం ఆనందదాయకంగా ఉందన్నారు. గడచిన సంవత్సర కాలంగా గుంటూరుతో పాటు, పరిసర ప్రాంతాలలో విరివిగా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ అందమైన చిరునవ్వు కోసం కృషి చేస్తున్నామని అన్నారు. తమపై నమ్మకం ఉంచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. హాస్పిటల్‌లో అన్ని రకాల దంత సమస్యలకు అధునాతన వైద్య పరికరాలతో అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నా యని ఆమె తెలిపారు. హాస్పిటల్‌లో ఫుల్ మౌత్ రీ హాబిలిటేషన్, డెంటల్ ఇంప్లాంట్స్, ఇన్ విజలైన్ అలైనర్స్, స్మైల్ డిజైనింగ్, రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, టీత్ వైటెనింగ్, లేజర్ సర్జరీ, చైల్డ్‌కేర్ వంటి అధునాతన దంత వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. హాస్పిటల్‌లో అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఖచ్చితమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నా యని, మొదటి వార్షికోత్స వం సందర్భంగా డిసెంబర్ 8-10 తేదీల్లో ఓపి సేవలు ఉచితమని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, నగర ప్రము ఖులు పాల్గొన్నారు.

